SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 216 ఎడిటర్ : విక్రం కుమార్ మంగళవారం 15 ఏప్రిల్ 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

## ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకం

- ఇక ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందించాం
- కాంగ్రెస్ సామాజిక న్యాయానికి కట్టుబడి వర్గీకరణ పూర్తిచేసింది: ఉత్తమ్

సమయం న్యూస్, హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని, ఇక వెంటనే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పోస్టులు నోటిఫై చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి,

తరువాయి 2లో





## రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్‌కు ఘన నివాళి

- పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు

సమయం న్యూస్, హైదరాబాద్, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ : రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌తో

తరువాయి 2లో

## అంబేడ్కర్ అందరివాడు

- ఆయన ఏ ఒక్క వర్గానికో ప్రతినిధి కాదు
- అసమానతలపై యుద్ధం చేసిన యోధుడు
- పీ4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలన
- అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం మళ్లీ తెస్తాం
- రాజ్యాంగ నిర్మాత జయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు

2లో



## అది పూర్తిగా ప్రభుత్వ భూమే

- కంచగచ్చిబౌలి భూమిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టీకరణ
- సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పణ

**సమయం న్యూస్, ఢిల్లీ:** కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానిదేనని, అది అటవీ భూమి కాదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో స్పష్టంచేసింది. ఈ భూమి ఎప్పుడూ అటవీ రికార్డుల్లో లేదంది. వివిధ ప్రభుత్వ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ల ద్వారా ఆ భూమిని చదును చేయడం వివాదాస్పదంగా మారడంతో జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును సుమోటోగా విచారించి వెంటనే అక్కడి కార్యకలాపాలపై స్టే విధించడంతోపాటు ఐదు అంశాలకు సమాధానమిస్తూ ఈ నెల 16లోపు అఫిడవిట్

తరువాయి 2లో





## పార్క్‌హయత్ హోటల్‌లో అగ్నిప్రమాదం

- ఆ సమయంలో అక్కడే ఉన్న సన్‌రైజర్స్ జట్టు

**సమయం న్యూస్, బంజారాహిల్స్ :** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఉదయం 8గంటల సమయంలో హోటల్‌లోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు, పెద్ద ఎత్తున పొగ వ్యాపించాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అదే హోటల్ ఐదో అంతస్తులో ఉండటంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. అగ్నిమాపక అధికారి సాయిరెడ్డి నేతృత్వంలోని బృందం ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పింది. రెండుగంటల తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. స్పా గదుల్లో షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండొచ్చని అగ్నిమాపక అధికారి చెప్పారు.

## భూవివాదాలకు ఇక చెల్లు

### భూ భారతితో అది సాధ్యం

- అమలు బాధ్యత రెవెన్యూ సిబ్బందిదే
- నాటి పాలకులు వారిని దోషులుగా చిత్రీకరించారు.. నాటి ముఖ్యమంత్రి ఎలా దూషించారో చూశారు
- రెవెన్యూశాఖపై సృష్టించిన అపోహల్ని తొలగించుకునేలా పనిచేద్దాం : సీఎం రేవంత్‌రెడ్డి
- పోర్టల్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

2లో



## రష్యా కావాలని చేసిన దాడి కాదది

* పొరపాటున జరిగింది: ట్రంప్

**వాషింగ్టన్ :** ఉక్రెయిన్ నగరం సుమీపై రష్యా చేసిన క్షిపణి దాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. అదే సమయంలో అది పొరపాటున జరిగిన దాడిగా పేర్కొన్నారు. ''దాడి దారుణం. పొరపాటున జరిగిందని నాకు చెప్పారు. అయితే అది భయంకరమైందే. యుద్ధం

తరువాయి 2లో





## మహిళా సెలబ్రిటీల రోదసియాత్ర..!

- బృందంలో బెజోస్ కాబోయే సతీమణి కూడా
- బ్లూ ఆరిజిన్ సంస్థ వినూత్న ప్రయోగం

2లో

## మళ్లీ అమెరికాకు మన రొయ్య...

- ఎగుమతికి సిద్ధంగా 30 వేల నుంచి 40 వేల టన్నులు
- 100 కౌంట్ రొయ్యలకు కిలోకు రూ.220 నుంచి రూ.230
- 30, 60 కౌంట్ రొయ్యకు నామమాత్రపు ఊరట
- సుంకాలకు ముందున్న ధరలతో పోలిస్తే రూ.40 తక్కువే

2లో



# అది పూర్తిగా ప్రభుత్వ భూమే...

(మొదటిపేజీ తరువాయి)

దాఖలు చేయాలని ఆదేశించింది. 1.అటవీ భూమిగా చెబుతున్న ప్రాంతంలో చెట్లను కొట్టేయడంతోపాటు ఇతరత్రా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితి ఏమొచ్చింది? 2.రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న అభివృద్ధి కార్యకలాపాలకు పర్యావరణ ప్రభావ మదింపు ధ్రువపత్రం ఉందా? 3.చెట్ల నరికివేతకు అటవీ, ఇతర స్థానిక చట్టాల కింద అవసరమైన అనుమతులు ఉన్నాయా? 4.సుప్రీంకోర్టు ఉత్తర్వులతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీలో అటవీ ప్రాంతాల గుర్తింపు అంశాలతో సంబంధం లేని అధికారులను ఎందుకు నియమించారు? 5.ఇప్పటివరకు కొట్టేసిన చెట్లను ప్రభుత్వం ఏంచేసింది?అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నిర్దేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా అఫిడవిట్ దాఖలుచేసింది. ''అది ఎప్పుడూ అటవీభూమిగా లేదు. పూర్తిగా ప్రభుత్వ భూమి. రెండు దశాబ్దాలుగా న్యాయవివాదం కొనసాగడంతో ఖాళీగా వదిలేయడంతో చెట్లు పెరిగాయి. ప్రభుత్వ కార్యకలాపాల విస్తరణకు ఇది ఉత్తమమైన ప్రాంతం. ఈ భూమిపై వివాదంలేదు. ప్రభుత్వం అభివృద్ధి చేస్తే పెట్టుబడులను ఆకర్షించి వేగంగా ఉద్యోగాల సృష్టికి వీలవుతుంది. ఈ భూమి ఓపెన్‌గా ఉండటంతోనే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జంతువులు వచ్చిపోతున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీ, ఇదీ కలిపి ఉన్న 2వేల ఎకరాల్లో జంతువులు తిరుగుతుంటాయే తప్ప ఇక్కడ వాటికి ఆవాసం లేదు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాక వాటికి ఇబ్బంది కల్గించకుండా చర్యలు చేపడతాం. ఇక్కడ కొట్టేసిన చెట్లు నిషేధిత విభాగంలోకి రావు. అవసరమైతే వాటికోసం ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి మొక్కలను పెంచుతాం'' అని ప్రభుత్వం వివరించింది.

## ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి)

ఎస్సీ వర్గీకరణ మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సామాజిక న్యాయం కల్పించేందుకు అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన జయంతి సందర్భంగా ఈ నెల 14(సోమవారం) వర్గీకరణ అమల్లోకి తీసుకువచ్చామని.. ఇది చరిత్రాత్మక దినంగా ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తీసుకువస్తూ జారీ చేసిన ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చామని వెల్లడించారు. గవర్నర్ ఆమోదం, వర్గీకరణ ఉత్తర్వులు, రోస్టర్ విధానం, విధివిధానాలు, తెలంగాణ సబార్డినేట్ సర్వీసు నిబంధనల సవరణకు సంబంధించి వేర్వేరు ఉత్తర్వులు జారీచేశామన్నారు. సోమవారమిక్కడ సచివాలయంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్, ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్, ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం భారాసకు పేటెంట్‌గా ఉందని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్నపుడు వర్గీకరణ ఎందుకు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి వర్గీకరణ చేసిందన్నారు. ''సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా, రాష్ట్రాలకే అధికారాలు కట్టబెడుతూ తీర్పు ఇచ్చిన 23 గంటల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేస్తామని శాసనసభలో ప్రకటించారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. ఉపసంఘం పంజాబ్, హరియాణా, తమిళనాడులో అమలవుతున్న వర్గీకరణను అధ్యయనం చేసింది. ఎస్సీల్లోని 59 కులాల వెనుకబాటుతనంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ ప్రభుత్వ విభాగాలు అందించిన విద్య, ఉద్యోగ సమాచారాన్ని పూర్తిగా అధ్యయనం చేసి, ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించింది. 2026 జనాభా లెక్కల్లో ఎస్సీల జనాభా ఎంత ఉంటే.. అంతే స్థాయిలో రిజర్వేషన్లు పెంచుతాం. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కొత్తగా ప్రకటనలు ఇవ్వబోమని ప్రకటించాం. తాజాగా ఆ ప్రక్రియ పూర్తయినందున త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విభాగాధిపతులతో సమావేశమై ఉద్యోగ ఖాళీలు గుర్తించి, వాటిని నోటిఫై చేస్తూ ముందుకు వెళ్తాం'' అని ఉత్తమ్ తెలిపారు.

* **అన్నివర్గాలు ఉన్నతస్థాయికి వచ్చేలా..: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

''అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాలు ఉన్నతస్థాయికి వచ్చేలా బలోపేతం చేసేందుకు వర్గీకరణ అమలు చేస్తున్నాం. ఏకసభ్య కమిషన్ 8వేల అప్పీళ్లు పరిశీలించి, పూర్తిస్థాయి అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. 2025 ఫిబ్రవరి 4న వర్గీకరణ బిల్లు, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తూ ప్రభుత్వం ఆ రోజును సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పువెలువడిన ఎనిమిది నెలల్లోనే 30 ఏళ్ల పోరాటాలు, డిమాండ్‌ను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడింది. ఈ వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదు''అని మంత్రి దామోదర్ తెలిపారు.

## మహిళా సెలబ్రిటీల రోదసియాత్ర!

వాషింగ్టన్: అమెరికాకు చెందిన వ్యాపార దిగ్గజం జెఫ్ బెజోస్ రోదసిలో ఒక వినూత్న ప్రయోగాన్ని చేపట్టారు. మహిళా సెలబ్రిటీల బృందంతో అంతరిక్ష యాత్ర నిర్వహించారు. వీరిలో ఆయన కాబోయే సతీమణి లారెన్ శాంచెజ్ కూడా ఉన్నారు. న్యూ షెపర్డ్ వ్యోమనౌక ద్వారా ఈ యాత్ర సాగింది. పశ్చిమ టెక్సాస్ నుంచి ఇది ఆరంభమైంది. ఈ వ్యోమనౌక నింగిలో 107 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. 11 నిమిషాల పాటు సాగిన ఈ యాత్రలో.. పర్యాటకులంతా కొన్ని నిమిషాల పాటు భారరహితస్థితిని ఆస్వాదించారు. అనంతరం ఈ వ్యోమనౌక భూమికి తిరిగొచ్చింది. మొత్తం ఆరుగురు మహిళలు ఈ యాత్రలో పాల్గొన్నారు. వీరిలో శాంచెజ్‌తోపాటు అమెరికన్ గాయని కేథీ పెర్రీ, ప్రముఖ జర్నలిస్టు గేల్ కింగ్, చిత్ర నిర్మాత కెరియాన్ ఫ్లిన్, అమెరికా అంతరిక్ష సంస్థనాసాలో ఇంజినీర్‌గా పనిచేసి, ఆ తర్వాత.. సైన్స్ విద్యను ప్రోత్సహించడానికి సొంత కంపెనీలను ప్రారంభించిన ఐషా బోవ్, ఇతర నక్షత్రాల చుట్టూ తిరుగుతున్న గ్రహాలపై పరిశోధనలు చేసిన అమండా ఎంగుయెన్ ఉన్నారు. బ్లూ ఆరిజిన్ సంస్థకు ఇది 11వ అంతరిక్ష యాత్ర. అమెరికాకు సంబంధించి.. పూర్తిగా మహిళలతోనే యాత్రను నిర్వహించడం ఇదే మొదటిసారి. 1963లో సోవియట్ వ్యోమగామి వాలెంటీనా తెరిష్కోవా ఒక్కరే రోదసిలోకి వెళ్లి వచ్చారు. ఆమె.. రోదసియాత్ర నిర్వహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. ప్రస్తుత యాత్రలో పాల్గొన్న శాంచెజ్.. హెలికాప్టర్ పైలట్, టీవీ జర్నలిస్టుగా కూడా పనిచేశారు. రెండు నెలల్లో ఆమె బెజోస్‌ను పరిణయమాడనున్నారు.

## రష్యా కావాలని చేసిన దాడి కాదది

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభమైనప్పుడు నేను అధికారంలో ఉంటే అసలు ఈ విధ్వంసం జరిగి ఉండేదే కాదు'' అని ట్రంప్ పేర్కొన్నారు. సుమీపై రష్యా ఆదివారం చేసిన క్షిపణి దాడిలో 34 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి అమెరికా అధ్యక్ష రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ రష్యాకు వెళ్లిన రెండు రోజుల అనంతరం ఈ దాడి జరగడం గమనార్హం. ఇదిలా ఉండగా ఉక్రెయిన్ యుద్ధంతో తనకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇది బైడెన్ యుద్ధమని అన్నారు. ''ఈ యుద్ధంలోకి నేను కాకతాళీయంగా వచ్చాను. గత అధ్యక్ష పదవి కాలంలో ఈ యుద్ధం జరగకుండా చూశాను'' అని తెలిపారు.

**వచ్చి ఏం జరుగుతోందో చూడండి: జెలెన్‌స్కీ**

రష్యా చేసిన దాడి వల్ల జరిగిన వినాశనాన్ని ఇక్కడికి వచ్చి కళ్లారా చూడాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కోరారు. ''యుద్ధాన్ని ముగించాలని పుతిన్ ఎప్పుడూ కోరుకోలేదు. మా దేశాన్ని పూర్తిగా నాశనం చేయాలని చూస్తున్నాడు. పుతిన్‌ను నమ్మనని చాలాసార్లు అమెరికా అధ్యక్షుడితో చెప్పాను. దయచేసి ఏవైనా నిర్ణయాలు తీసుకొనే ముందు, చర్చలు చేపట్టేముందు చూడటానికి రండి. దాడులు జరుగుతున్న ఏ నగరంలో అయినా మీరు పర్యటించవచ్చు'' అని జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

## అంబేడ్కర్ అందరివాడు

అమరావతి, తాడికొండ, న్యూస్‌టుడే: 'అంటరానితనం, వివక్ష, అవమానాలు, అసమానతల వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని అంబేడ్కర్ ముందుకెళ్లారు. సమస్యలపై యుద్ధం చేసిన గొప్ప యోధుడు అంబేడ్కర్' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీర్తించారు. భారత ప్రజాస్వామ్యానికి దశ, దిశ నిర్దేశించిన అంబేడ్కర్ ఏ ఒక్కరికో, ఏ ఒక్క వర్గానికో ప్రతినిధి కాదు.. మనందరివారు' అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడే అంబేడ్కర్‌కు 'భారతరత్న' ఇప్పించిన ఘనత తెదేపాదని గుర్తుచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రూ. 102 కోట్లతో సాంఘిక సంక్షేమ వసతిగృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన పీ4 కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించడంతో అంబేడ్కర్ గొప్ప వ్యక్తిగా ఎదిగారన్నారు. అదేవిధంగా పేదలకు సంపన్నులు సాయం అందిస్తే వారు ఉన్నతస్థాయికి వెళతారని చెప్పారు. ఆ కుటుంబాన్ని చూస్తే బాధేసింది . ఏ సమాజం అభివృద్ధి అయినా అక్కడి బలహీనవర్గాల పురోగతి మీద ఆధారపడి ఉంటుందని అంబేడ్కర్ పేర్కొన్నారని ఆయన స్ఫూర్తితో పేదరిక నిర్మూలనకు పీ4ని తీసుకొచ్చానని చంద్రబాబు తెలిపారు. 'పొన్నెకల్లులోని ఓ దళిత కుటుంబాన్ని కలిసి మాట్లాడా. మూడు కుటుంబాలవారు కేవలం రెండు గదుల్లో నివసిస్తున్నారు. నలుగురు చిన్నారులు, ఆరుగురు పెద్దలు మొత్తం పదిమంది ఉంటున్న ఇల్లు చూసినప్పుడు చాలా బాధేసింది. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వారి సమస్యలు తెలుస్తాయని వాళ్ల ఇంటికి వెళ్లా. పేదలను అభివృద్ధి చేసేందుకు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి. నేను అందరివాడిని. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టాను. ఉక్కు సంకల్పంతో సాధిస్తాను. రాష్ట్రం, 5 కోట్ల ప్రజల కోసం మాట్లాడుతున్నాను. బలహీనవర్గాలను పైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నా. అందులోంచి పుట్టిన ఆలోచనే 'మార్గదర్శి బంగారు కుటుంబం'. ఆర్థికంగా స్థిరపడిన వారు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి సమగ్రాభివృద్ధికి ముందుకు రావాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## మళ్లీ అమెరికాకు మన రొయ్య



అమరావతి: పెంచిన సుంకాల అమలును వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో.. ఆంధ్ర రొయ్యకు మళ్లీ కాస్త ఊపిరొచ్చింది. వందల కంటెయినర్లు మళ్లీ సముద్ర మార్గాన బయల్దేరేందుకు సిద్ధమవుతున్నాయి. దీంతో శీతల గోదాముల్లోని నిల్వలు క్రమంగా ఖాళీ అవుతున్నాయి. అయితే రైతుకు మాత్రం.. సుంకాల ప్రకటనకు ముందున్న ధరలైతే దక్కడం లేదు. 100 కౌంట్‌కు ఇచ్చే ధర గతంలో రూ.240 ఉండగా ఇప్పుడు రూ.230 వరకు లభిస్తోంది. 30 కౌంట్ ధరలో తేడా చాలా ఎక్కువగా ఉంది. సుంకాల ప్రకటనకు ముందు కిలో రూ.470 చొప్పున కొనగా.. ఇప్పుడు రూ.420 నుంచి రూ.430 మాత్రమే ఇస్తున్నారు. వీటికి ధరలు పెంచాలని రైతులు కోరుతున్నారు.

**మధ్యాహ్నం నుంచి కాస్త పెరిగిన ధరలు**

సుంకాల ప్రకటనకు ముందు రైతుల నుంచి కొన్న రొయ్యలు గోదాముల్లోనే ఉన్నాయి. సుంకాల అమలుకు 90 రోజులు గడువు ఇవ్వడంతో వాటన్నింటిని అమెరికాకు ఎగుమతి చేసేందుకు వ్యాపారులు సిద్ధమయ్యారు. ఇవి సుమారు 30 వేల నుంచి 40 వేల టన్నులు ఉంటాయని అంచనా. అంటే సుమారు 3 వేల నుంచి 4వేల కంటెయినర్ల సరకు. ఎగుమతికి వ్యాపారులు సిద్ధమవడంతో రొయ్యల కొనుగోలులో పురోగతి కనిపించింది. సోమవారం ఉదయంతో పోలిస్తే మధ్యాహ్నం నుంచి రొయ్య ధరల్లో కొంతపెరుగుదల కనిపించింది. 30 కౌంట్ రొయ్య ఉదయం కిలో రూ.420 ఉండగా మధ్యాహ్నం తర్వాత రూ.10 పెరిగి రూ.430 అయింది. 25 కౌంట్ రొయ్య కిలో రూ.470 నుంచి రూ.500కి చేరింది. చిన్నకౌంట్ రొయ్యకు కిలోకు రూ.510 పెంచారు.

**ఆక్వా సలహా కమిటీ సమావేశం అర్ధాంతరంగా ముగింపు**

రొయ్యల ధరలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆక్వా సలహా కమిటీ సమావేశం సోమవారం జూమ్ విధానంలో జరిగింది. అప్సడా వైస్ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఉపసభాపతి రఘురామకృష్ణరాజుతోపాటు ఎగుమతిదారులు, రైతు ప్రతినిధులు హాజరయ్యారు. రొయ్యకు ధర పెంచాలని రైతులు కోరగా.. ఇప్పటికిప్పుడు ధరలు నిర్ణయించలేమని ఎగుమతి వ్యాపారులు సమాధానమిచ్చారు. 70% ఉత్పత్తి కొనుగోలు ట్రేడర్ల ద్వారా జరుగుతోందని వివరించారు. రైతుల నుంచి కొనుగోలు చేసేది ట్రేడర్లే అయినా చివరకు చేరేది వ్యాపారులకేనని రైతులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. వ్యాపారులు నిర్ణయించిన ధరకే వారు కూడా కొంటారని.. ప్రతి 15 రోజులకోసారి ధరలు ప్రకటించాలని కోరారు. దీనిపై కొద్దిసేపు వాడీవేడిగా వాదనలు చోటుచేసుకున్నాయి. తాము మిగిలిన వ్యాపారులతో చర్చించి నిర్ణయం వెలువరిస్తామని, ఇప్పటికిప్పుడు ధరలు ప్రకటించలేమంటూ ఎగుమతిదారుల సంఘ ప్రతినిధులు స్పష్టం చేయడంతో సమావేశం అర్ధంతరంగా ముగిసింది. మంగళవారం మరోసారి సమావేశం జరగనుంది.

## భూవివాదాలకు ఇక చెల్లు

హైదరాబాద్: భూవివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగానే తమ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న తపనతోనే ఈ చట్టాన్ని వారికి అంకితం చేస్తోందన్నారు. భూభారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''తెలంగాణ ప్రాంతంలో వందల ఏళ్ల నుంచి భూమి చుట్టూనే పోరాటాలు జరిగాయి. నాడు కుమురం భీం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరాటం చేసినా.. నిజాంకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేసినా భూమితో వారికున్న అనుబంధం నుంచి పుట్టుకొచ్చినవే. ఆ పోరాటాల నుంచి ఏర్పడిన రెవెన్యూ చట్టాలు భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ భావించారు. భూమిపై చర్చ ఎప్పుడొచ్చినా బూర్గుల రామకృష్ణారావు దగ్గరి నుంచి పీవీ నరసింహారావు వరకు చేపట్టిన భూసంస్కరణలే గుర్తుకొస్తాయి. సీలింగ్ చట్టం తీసుకొచ్చి.. జమీందార్లు, జాగీర్దార్ల నుంచి లక్షల ఎకరాలు తీసుకొని పేదలకు ఆత్మగౌరవం తెచ్చేలా పంచింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే. దాదాపు 65 ఏళ్లు 69 లక్షల భూకమతాలకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ సిబ్బందే కాపాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉన్నఫళంగా రెవెన్యూ చట్టాలను మార్చాలని పాలకుల మెదడులో కలిగిన ఆలోచనతో ప్రవేశపెట్టిన ధరణి ఒక పీడకలలా మారింది. ఒక తహసీల్దార్‌పైనే పెట్రోల్ పోసి తగలపెట్టే పరిస్థితి వచ్చింది. ధరణితో వచ్చిన మార్పులు ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమయ్యాయి. సిరిసిల్లలో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఓ మహిళ తన తాళిబొట్టును లంచంగా ఇచ్చింది. ఈ సమస్యలన్నింటికీ రెవెన్యూ సిబ్బందే కారణమని చెప్పి నాటి పాలకులు వారిని దోషులుగా, దోపిడీదారులుగా చిత్రీకరించారు. గత ప్రభుత్వ హయాంలో చట్టాలను కొందరికే చుట్టాలుగా మార్చి వేల ఎకరాలను కొల్లగొట్టే ప్రయత్నం జరిగింది వాస్తవం కాదా? అందుకే మేం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని చెప్పాం. పేదలకు చుట్టంగా ఉండాలనే ఈరోజు నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చాం. కోదండరెడ్డి నేతృత్వంలో వివిధ రాష్ట్రాల్లోని చట్టాలపై అధ్యయనం చేయించాం. నిజాం కాలం నుంచి అమలైన చట్టాలనూ పరిశీలించిన తర్వాతే భూ భారతిని తెచ్చాం. రెవెన్యూ అధికారులు ముందుగా నాలుగు పైలట్ మండలాల్లోని గ్రామాలకు వెళ్లి ప్రజల నుంచి సమాచారం సేకరిస్తారు.

**మీరు ప్రేక్షకులు కాదు.. అతిథులు**

ఖమ్మం జిల్లా పాలేరులో లక్ష మందితో బహిరంగ సభ పెట్టి భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేద్దామని మంత్రి పొంగులేటి అన్నారు. కానీ, ఈ చట్టాన్ని ప్రజల్లోకి చేర్చేది రెవెన్యూ సిబ్బంది కాబట్టి వారినే పిలవాలని సూచించా. అందుకే ఈరోజు మీరు ప్రేక్షకులు కాదు.. అతిథులు. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దొంగలుగానో, దోపిడీదారులుగానో చిత్రీకరించదలుచుకోలేదు. అంతటా ఉన్నట్లు రెవెన్యూశాఖలోనూ ఎవరైనా తప్పు చేయొచ్చు. అంతమాత్రాన శాఖను మొత్తం ప్రజల ముందు దోషిగా నిలబెట్టి.. అవమానించేలా మాట్లాడే విధానానికి నేను వ్యతిరేకం. రెవెన్యూశాఖను అప్పటి ముఖ్యమంత్రి శాసనసభ లోపల, బయట ఎలా దూషించారో మీరు చూశారు. అలాంటి వారిని సమాజానికి దూరంగా పెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మీ ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవం. గ్రామాల్లో ప్రజల దగ్గరికెళ్లి రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు తెలుసుకొని భూముల లెక్కలు పక్కాగా రాద్దాం'' అని సీఎం అన్నారు.

## రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్‌కు ఘన నివాళి

(మొదటిపేజీ తరువాయి)

కలిసి నివాళులర్పించారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తదితరులు నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ నెక్లెస్‌రోడ్‌లోని 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని.. అక్కడ ఏర్పాటు చేసిన గ్యాలరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ 'రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా, భారాస చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటూ కాంగ్రెస్ చేపట్టిన సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాం. దేశంలో కులగణన చేసి దామాషా ప్రకారం సంపద, వనరులు రాజకీయ అవకాశాలను బడుగు బలహీన వర్గాలకు పంచాలని కృషి చేస్తున్న రాహుల్ గాంధీని తిరోగమనవాది అని ప్రధాని మోదీ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పేర్కొన్నారు. నెక్లెస్‌రోడ్డులో రెండేళ్ల కిందట కొలువుదీరిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం, మ్యూజియం తిలకించేందుకు తొలిసారిగా సందర్శకులకు అనుమతి ఇవ్వడంతో ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే మొదలైన జనం తాకిడి రాత్రి దాకా కొనసాగింది. గ్యాలరీలో రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించేందుకు వచ్చిన భారాస ఎమ్మెల్సీ కవిత తమను విగ్రహంపైకి అనుమతించాలంటూ కొద్దిసేపు నిరసన తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పటాన్ చెరు, ఏప్రిల్ 14 : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రైతులను కోరారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం వ్యాప్తంగా రైతులకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విజయ్ కుమార్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబర్ పేట, ఏప్రిల్ 14, సమయం న్యూస్:** హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఆర్థిక వేత్తగా, న్యాయ కోవిదునిగా, రాజనీతిజ్ఞునిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అంటరాని తనం, వివక్షలపై ఆయన చేసిన



పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు కరిపే అనిల్ కుమార్ వంజరి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కంది శ్రవణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ధర్మేందర్ నాయక్, చింతల బాబురావు, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు గణేశ్ నాయక్, శివరాజ్, మురళీకృష్ణ ముదిరాజ్, రాజన్న, సోలమన్ బాబు, వాసు నాయక్, నర్సింగ్ రావు, జావేద్, సంపత్, లక్ష్మీనారాయణ, కృష్ణ, మల్లు నాయక్, సయ్యద్, సాయికిరణ్, సుమన్ నాయక్, జయరాజ్, సాయి, కలీం, అఖిల్, టీంకు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

వెల్దుర్తి ఏప్రిల్ 14,సమయం న్యూస్ : భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. వెల్దుర్తి మండల కేంద్రం లో భారత రత్న డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ విగ్రహనికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్ మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన మహ నీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం, అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, వెల్దుర్తి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, నాయకులు జెగ్గ అశోక్,తోట నరసింహులు, రమేష్ చందర్, శ్రీను వాసు గౌడ్,బిఆర్ఎస్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## అంబర్ పేట నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు

**అంబర్ పేట, ఏప్రిల్ 14, సమయం న్యూస్:** అంబర్ పేట లోని వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కూబ్టి గూడ, లింగంపల్లి x రోడ్స్, కృష్ణ నగర, తులసీ రామ్ నగర్ (లంకా), అంబర్పేట్ x రోడ్స్, బాపు నగర్, రెడ్ బిల్డింగ్, ఓయూ క్యాంపస్, ఫీవర్ హాస్పిటల్, రత్న నగర్, సత్య నగర్, ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు తో పాటు కార్పొరేటర్ శ్రీ ఈ విజయ్ కుమార్ గౌడ్ గారు, కాచిగూడ



బిఆర్ఎస్ సీనియర్ లీడర్ ఓం ప్రకాష్ యాదవ్ గారు, డివిజన్ ప్రెసిడెంట్లు భీష్మ దేవ్, మేడి ప్రసాద్, చంద్రమోహన్ ,సిద్ధార్థ ముదిరాజ్, గోల్నాక్ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్ భూపతి పాల్గొని, ఘనంగా నివాళులర్పించారు.



## భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

నేరెడ్మెట్, ఏప్రిల్ 14, సమయం న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు ఇందిరా ప్రియదర్శిని అన్నారు. సోమ వారం నేరేడ్మెట్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ప్రసాద్, చంద్రశేఖర్, కుట్టి శ్రీనివాస్, కపిల్, మహేష్ యాదవ్, టిక్కం తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

*** ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి**

నర్సాపూర్ ఏప్రిల్ 14, (సమయం న్యూస్) : అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి నర్సాపూర్ పట్టణం చిల్డ్రన్ పార్క్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఆమె మాట్లాడుతూ ఎందరో అణగారిన జీవితాల్లో వెలుగులు నింపారని అనేక దేశాలకు స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు, నూట ఇరవై ఐదు అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టిన ఘనత బి ఆర్ ఎస్ కు చెందుతుందని అక్కడ అంబేద్కర్ ఫోటో మ్యూజియం ఏర్పాటు



చేసి సందర్శకులకు అందుబాటులో ఉంచితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మ్యూజియం చూడకుండా తాళం వేసి. అంబేద్కర్ ను బంధించే విధంగా చేశారని ప్రజాస్వామ్యాన్ని కూలి చేశారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం పరిరక్షణ కార్యక్రమాలు చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు. కెసిఆర్ సచివాలయంకు అంబేద్కర్ పేరు పెట్టారని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్, సూరారం నర్సింలు, చౌటి జగదీష్ ,పట్టణ బారాసా అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, మండల అధ్యక్షులు భోగ శేఖర్, షేక్ హుస్సేన్, ప్రసాద్, బాల్ రెడ్డి ,ఆంజనేయులు, జ్ఞానేశ్వర్ గుప్త, రాకేష్ గౌడ్,గుమ్మడి పోచయ్య, హమేద్,శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు



## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

*** ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు, ఏప్రిల్ 14 : బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జీఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సిఐ వినాయక్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వెంకటేష్, నర్రా బిక్షపతి, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మల్కాజిగిరి ఏప్రిల్ 14 (సమయం న్యూస్) : మల్కాజిగిరి వసంతపురి కాలనీ జయశంకర్ చౌకు వద్ద ప్రొఫెసర్ జయశంకర్ వెల్ఫేర్ అసోసియేషన్, మరియు కాలనీవాసుల సమక్షంలో పండగ వాతావరణంలా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా సాగాయి . ఈ సందర్భంగా అంబేద్కర్ మానవ గౌరవ గీతాన్ని సందేశముగా



పంపిన మహానుభావుడు, ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీల, రిజర్వేషన్ కల్పించిన మహా నాయకుడు, ఈరోజు విద్యార్థులకు చదువుకోవడానికి హాస్టల్లో కనిపించిన ఘనత అంబేద్కర్ గారిని అని వారు చెప్పసాగారు.



## ఘనంగా డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

రాయపోల్. ఎప్రిల్ 14.సమయం న్యూస్ : బడుగు, బలహీన వర్గాల కోసం యుద్ధం చేసిన ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, అంటరానితనం కులవివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశను చూపిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు మండల కేంద్రం రాయపోల్తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆ మహనీయుడు చేసిన పోరాట పటిమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు,మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, టెంకంపేట నర్సింలు, కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, సెక్రెటరీ శివకుమార్,వివిధ సంఘాల నాయకులు జోగు ఎల్లయ్య, తుడుం ప్రకాష్, ఉషనగల్ల ఎల్లం, గుని చంద్రం, మల్లగల్ల సాయిలు, తుడుం నరసింగరావు, తుడుం స్వామి, నర్సయ్య,శేఖర్, కూచిగారి రాములు,బండ్ల స్వామి,అయ్యగల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# అంబేడ్కర్.. ఆశయాలకు తూట్లు !

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబంధు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

## జై బాబు.. జై భీమ్.. జై సమ్మిదాన్ లో భాగంగా

# శివంపేట మండలంలో పాదయాత్ర!!



**శివంపేట్ ఏప్రిల్ 14( సమయం న్యూస్ ) :** శివంపేట్ మండలం చిన్న గొట్టి ముక్కల కుడలి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాలకు ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించారు. శివంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు చిన్న గొట్టిముక్ల ప్రధాన రహదారి నుండి గోమారం గ్రామం వరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. . చిన్న గొట్టుముక్కల పాదయాత్రలో భాగంగా చెన్నాపూర్ గోమారం గ్రామాలలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి విలేకరుల సమావేశంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని కుల గణన నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం కల్పించిన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది

*** సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం***

గోమారం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు రాజు యాదవ్ ఇంట్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి, మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి భోజనం చేశారు. మండల సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులకు కార్యకర్తలకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, చింతల కర్ణాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం, కమలాపూర్ సింగ్, బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, సుధీర్ రెడ్డి, మరియు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

- **అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రభుత్వ పాలన**
- **సబండ వర్గాలకు సంక్షేమ పథకాలు**
- **కరీంనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రం**
- **మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**
- **ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**





**కరీంనగర్ ఏప్రిల్ 14 సమయం న్యూస్ :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని కరీంనగర్ జిల్లా మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కొవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాలు అందడం కోసం అనేక చట్టాలను రూపొందిస్తున్నా మని తెలిపారు. సామాజిక సాధికారత దిశగా ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా యువతకు వివిధ పోటీ పరీక్షల్లో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. సివిల్ సర్వీసెస్ లో మెయిన్స్ కి అర్హత సాధించిన వారికి లక్ష రూపాయల ఉపకార వేతనం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 30 సంవత్సరాల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి, కబ్జాల నియంత్రణకు ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం మరో మంచి విషయమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ ల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ యువత చిన్న, మధ్యతరహ పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ రచించిన అనేక పుస్తకాలను చదువుకునేందుకు, ఆయన ఆలోచనలను, బోధనలను స్మరించుకునేందుకు కరీంనగర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాలన్న ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఆయన చూపిన బాటలో పయనించాలని సూచించారు. అంబేద్కర్ కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని భావితరాలు ముందుకు వెళ్లాలని సూచించారు. కుల మత వర్ణ లింగ భేదాలను చదువు ద్వారానే రూపుమాపవచ్చన్న అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో భారతదేశం పేరును నిలిచిపోయేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. భారత భవిష్యత్తును ముందుగా ఆలోచించి ఆయన రాసిన పుస్తకాలు భవిష్యత్తు తరాలకు ఎన్నో మార్గాలు చూపాయని తెలిపారు. అంబేద్కర్ లక్ష్యం ముందుకు తీసుకెళ్లేందుకు, ఎస్సీ ఎస్టీలు బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ, బీసీలు లబ్ధి పొందుతారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ 70 సంవత్సరాల తర్వాత కూడా దేశ పౌరులంతా ఐక్యంగా ఉన్నారంటే అందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనలే కారణమని అన్నారు. భారతదేశానికి సరిపోయే విధంగా మంచి ఆలోచనలను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. ఆయన ఆలోచనలు భవిష్యత్ తరాలు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, పలువురు ప్రజా సంఘాల నేతలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిందుల పోచమ్మ దేవి ఆలయ 3వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహణ



బోధన్ పట్టణం, 14 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ క్యాంప్ రోడ్డులో గల *చిందుల పోచమ్మ దేవి ఆలయ 3వ వార్షికోత్సవం* సోమవారం నాడు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడాయి. వేడుకల సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది ఈ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ అమ్మవారు ఎంతో మహిమగలదని, తమ పూర్వీకుల నుండి ఈ దారిలో వెళ్లేవారు వచ్చేవారు అమ్మవారిని పూజించగా కోరికలు తీరేవని రైతులు పంట వేసేటప్పుడు పంట కోసేటప్పుడు మొదటగా అమ్మవారిని పూజించి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించే వారని కూరగాయలు, పంటలు కోయగా మొదటి నైవేద్యం అమ్మవారికి ఇవ్వడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని అందుకే అమ్మవారి చల్లగా చూస్తున్నారని రైతుల అభిప్రాయం తెలియజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ప్రదేశానికి వెళ్లడానికి రహదారి సరిగ్గా లేదని రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వారు చొరవ చూపి రహదారిపై ఏర్పాట్లు చేయాలని రైతుల కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈరపురం పోశెట్టి, ప్రధాన కార్యదర్శి ఆలూర్ గంగాధర్, కోశాధికారి ఆశోల్ల వీరేశం, ఇతర కమిటీ సభ్యులతో పాటు పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు బీర్కూర్ శంకర్, సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు. చిందుల పోచమ్మ దేవాలయం భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.



## రాజీవ్ యువ వికాసం గడువు పొడిగింపు!

* **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్.!!**



శివంపేట్ ఏప్రిల్ 14 (సమయం న్యూస్) : రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును ఏప్రిల్ 24 వరకు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గడువు పెంచిందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు. ఈ అవకాశాన్ని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## కొంతాన్ పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

శివ్వంపేట ఏప్రిల్ 14 (సమయం న్యూస్) : మెదక్ జిల్లా శివ్వంపేట మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కొంతాన్ పల్లిలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు, దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు




## అంబర్ పేట లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

* **పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్**

అంబర్ పేట, ఏప్రిల్,14, సమయం న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబర్ పెట్ శ్రీ రమణ చౌరస్తాలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి అంబర్ పెట్ శ్రీ రమణ చౌరస్తాలో,మరియు అంబర్ పెట్ డివిజన్ బాపునగర్,న్యూ పటేల్ నగర్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత సంఘసంస్కర్త అయినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బివిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి వేడుకలు

బోధన్ పట్టణం, 14 ఏప్రిల్, సమయం న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారతీయ విద్యార్థి సేన పట్టణ అధ్యక్షుడు కస్ప లింగం ఆధ్వర్యంలో సోమవారం రోజున బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్ప లింగం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆరాధ్య దైవం, ప్రపంచం గర్వించదగ్గ మహనీయుడు, భారతరత్న బిరుదాంకితుడు అని అభివర్ణించి, ఆయన జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని,



యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకాష్, శివ, బి.వి.ఎస్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ వేడుకలు సామాజిక సమానత్వానికి, విద్యా ప్రాధాన్యతకు గుర్తింపుగా నిలిచాయి.

# బాబా సాహెబ్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

* **అంబేద్కర్ జయంతి వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



కరీంనగర్ ఏప్రిల్ 14 సమయం న్యూస్ : నవభారత వైతాళికుడు, సామాజిక సమతా స్ఫూర్తి, సమున్నత విజ్ఞాన మూర్తి, బడుగుల దీప్తి,అణగారిన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. జై భీమ్ నినాదాలతో పల్లెలు మార్మోగాయి. ఆయా చోట్ల జరిగిన ఈ వేడుకల్లో మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అల్గునూరులో...**

తిమ్మాపూర్ మండలం అల్గునూరులో నిర్వహించిన జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ పాదయాత్రలో మానకొండూర్ శాసనసభ్యుడా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్ కొండల్ రావు, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, రమేశ్,బుడిగె కొండయ్య, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, ఎల్క రాజు, దుర్గా ప్రసాద్, రెడ్డిగాని రాజు, రజాక్, పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి,కంది లక్ష్మారెడ్డి, కాలువ స్వప్న, కాలువ మల్లేశం, కంది అశోక్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, కాత కొమురయ్య, పి. మహేందర్, కొమ్మ శ్రీనివాస్, తౌర్తి అరవింద్, తునికి మహేందర్, నాగేందర్, చిందం కిష్టయ్య, పి.మల్లారెడ్డి ముంజ శ్రీకాంత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**మానకొండూర్ లో...**

మానకొండూర్ మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతోపాటు పార్టీ నాయకులు పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ హక్కులు, సమ న్యాయం కోసం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. అంబేద్కర్ మార్గం అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ దళితాభ్యుదయానికి పునరంకితులం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో అందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఇ. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కోండ్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, వరాల చారి, ఎన్. రవి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సంపత్, ఆరెల్లి సుమన్ , సాయి చరణ్, అర్జున్,స రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో**

బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు ఐలేని శ్రీనివాసరెడ్డి, రొడ్డ మల్లేశం, నర్సింగం , చెప్యాల శ్రీనివాస్ గౌడ్, కుమార్, బైర సంతోష్, శ్రావణ్, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

* **సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు**
* **ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
* **అంబేద్కర్ కు ఘన నివాళి**
* **వైభవంగా జయంతి ఉత్సవాలు**
* **హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ టి జీవన్ రెడ్డి తదితరులు**



జగిత్యాల , ఏప్రిల్ 14, సమయం న్యూస్ : అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డా|| బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం లో తహసిల్ చౌరస్తా వద్ద డా|| బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి లక్ష్మణ్ కుమార్ పూలమాల వేసి ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆద్వర్యం లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని,కేక్ కట్ చేసి, ప్రసంగించారు. అదేవిధంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు,మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి గారు,జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని, ఆ మహానేత కన్న భారతావని కోసం కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి “విద్య ఉద్యమించు సంఘటితం” అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమా జాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం తో చర్చించి జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్, అలాగే ఎస్సీ స్టడీ సర్కిల్ కి శాశ్వత భవన నిర్మాణం మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక శాసన సభ్యులు సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఐక్య రాజ్య సమితి అతన్ని సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా ప్రకటించిందని, అందరూ అతను చూపినా బాటలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జగిత్యాల డిఎస్పి దుర్యేటి రఘు చందర్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జ్యోతి లక్ష్మణ్,అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంఘసభ్యులు, నాయకులు,అధికారులు,ప్రజలు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం గడువుపొడిగింపు!

* **మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా.!!**

శివంపేట్ ఏప్రిల్ 14 (సిరి న్యూస్) : రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును ఏప్రిల్ 24 వరకు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గడువు పెంచిందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. ఈ అవకాశాన్ని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## వివాహిత అదృశ్యం.. కేసు నమోదు

శివ్వంపేట ఏప్రిల్ 14( సమయం న్యూస్) : అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన శివ్వంపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధి సికింద్లపూర్ గ్రామానికి చెందిన పిట్టల సునీత (40) అనే వివాహిత ఈనెల ఆరవ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో భర్త సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

* అధికారికంగా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు
* పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు
* పంచశీల జెండా ఆవిష్కరణ
* అంబేద్కర్ సూచించిన హక్కులను ప్రజలు, ముఖ్యంగా యువత పరిరక్షిస్తూ ఆయన సూచించిన దారిలో నడవాలని కోరారు.




బోధన్ పట్టణం, 14 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలో భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి, పంచశీల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అనేక దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందని, ఆయన సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహామేధావి అని పేర్కొన్నారు. భారత ప్రజల హక్కులను పరిరక్షించిన అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. పట్టణ తహసీల్దార్ విట్టల్, పట్టణ సీఐ వెంకటనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, గర్ధవర్ వార్డ్ గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, డెగవత్ దూప్ సింగ్ నాయక్, బెంజర్ గంగారం పాల్గొన్నారు. ఇక మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య, నాయకులు తల్లారి నవీన్, అంకు దామోదర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఈశ్వర్, కోకన్వీనర్ నిరడి రవి, ఉంద్రా వెంకటి, కారం స్వామి, మోచి శంకర్, దేవేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సేవా సంస్థలు, ప్రజలు భారీగా హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.



## విద్యార్థినికి మైత్రి ఫౌండేషన్ చేయూత

జిన్నారం ఏప్రిల్ 14 (సమయం న్యూస్); మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన అతినారం దేవిక అనే విద్యార్థిని ఇటీవల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి, పై చదువుల నిమిత్తం డైట్ సెట్‌కు సిద్ధమవ్వాలనే లక్ష్యంతో ముందడుగు వేసింది. ఆర్థిక సమస్యల నేపథ్యంలో ఆమె మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయకుమార్‌ను సంప్రదించింది. విద్య అభ్యాసంలో ఉన్నతస్థాయిలో ప్రగతి సాధించాలనే అభిలాషను గమనించిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్, మైత్రి ఫౌండేషన్ తరఫున దేవికకు డైట్ సెట్ మరియు ఎన్డీఏ యన్ఏ పరీక్షలకు అవసరమైన పుస్తకాల మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని మైత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలను పలువురు అభినందించారు. మైత్రి ఫౌండేషన్ చైర్మన్ తో పాటు సభ్యులు చెన్నంశెట్టి మౌనిక, మహంకాళి నవీన్ సాగర్, ఆకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి

* వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్



అంబర్ పేట,ఏప్రిల్ 14,సమయం న్యూస్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 8 వార్డుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి ముందే భారతదేశ భవిష్యత్‌ను నిర్మించడంలో విశేష పాత్ర పోషించిన మహానుభావుడు, భారత రాజ్యాంగ శిల్పి డా. బీమ్‌రావ్ అంబేద్కర్ గారి జయంతిని మనం ప్రతి ఏప్రిల్ 14న ఘనంగా జరుపుకుంటున్నాం. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుంది. డా. అంబేద్కర్ స్వయంగా చాలా కష్టాలు అనుభవించినా, చదువు ద్వారా తన జీవితాన్ని మలుచుకున్న గొప్ప వ్యక్తి. ఆయన కేవలం ఒక చట్టవేత్తగా కాకుండా, సామాజిక సమానత్వం కోసం పోరాడిన సమాజసేవకుడిగా కూడా గుర్తించబడతారు. అంబేద్కర్ గారు దేశానికి రాజ్యాంగాన్ని రాశారు. మన దేశంలోని ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించేలా, కులమతాలకు అతీతంగా స్వేచ్ఛా భావనను అందించేలా ఆయన రాజ్యాంగాన్ని రూపొందించారు. బాలబాలికల విద్య కోసం, మహిళల హక్కుల కోసం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అంతులేనిది. మనకు అతను ఇచ్చిన గుణపాఠం ఏమిటంటే - జ్ఞానం, సమానత్వం, నైతికత. మనమందరం అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని, సత్యాన్ని, న్యాయాన్ని నిలుపుకోవాలి. చివరగా, మనం అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు నిజమైన నివాళి. శిక్షణ పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన మాటలను మనం జీవితంలో పెట్టుకొని ముందుకు సాగాలి అని బానుక నర్మదా మల్లికార్జున్ పేర్కొన్నారు.



## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు

జిన్నారం ఏప్రిల్ 14 (సమయం న్యూస్) ; జిన్నారం మండలంలోని సోలక్ పల్లి గ్రామంలోని రైతు వేదికలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన భూ భారతి పోర్టల్ శుభ పరిణామమని తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా రైతులకు ఉన్న కష్టాలు తొలగిపోతాయని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం భూ భారతి ద్వారా లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి ,నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,పూజారి కృష్ణ, మహేష్ ,నారా గౌడ్ ,నరేందర్ ,మల్లేష్, నాగరాజు ,వీరేందర్, గోపాల్ రెడ్డి ,సుధాకర్ ,రాజు సాజిత్ శ్రీరాములు,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జిన్నారం ఏప్రిల్ 14 (సమయం న్యూస్); జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో ఆయా గ్రామాల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయా గ్రామాల్లోనాయకులు, యువకులు జయంతి వేడుకలు జరుపుకుంటారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో నాయకులు మాట్లాడుతూ బలహీనవర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అన్నారు., దేశంలో కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 3 పొందుపరిచారని, దాని వల్లే నేడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల, మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని వివరించారు. అంబేద్కర్ చూపిన బాటలో మనమంతా నడపాలని, అంబేద్కర్ కలలు కన్న సమాజ ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గుమ్మడిదల లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలన్ బాల్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ,చంద్రారెడ్డి, రవీందర్ గౌడ్, వెంకటేశం గౌడ్, దాసరి శ్రీకాంత్, వంగేటి ప్రతాపరెడ్డి, నర్సింగరావు, రాజిరెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి, వడ్డే కృష్ణ, ,జనార్ధన్, సురేందర్ గౌడ్, నాయకోటి రాజేష్ , పుట్టి భాస్కర్ ,నరేష్ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతోత్సవం

బోధన్ పట్టణం, అంబేద్కర్ కాలనీ, 14 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని 18 అవార్డు అంబేద్కర్ కాలనీలోనీ మాల సంఘ భవనంలో సోమవారం రోజున రాజ్యాంగ కర్త, భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలను మాజీ కౌన్సిలర్ బెంజరి గంగారాం, కాలనీ ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా గౌతమ బుద్ధ, B.R.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి దీపారాధన చేసి, పంచశీల జండా ఆవిష్కరించి, గీతాలాపన చేయడం జరిగింది. కాలనీ ప్రముఖులు, మహిళలు, యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెంజరీ గంగారం, మాధవి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచానికి భారతదేశాన్ని, అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని పరిచయం చేసినా మహానుభావుడని, భారతదేశ రాజ్యాంగ నిర్మాణకర్త అని, నేడు తెలంగాణ ఏర్పాటు కావడానికి, యువకులకు ఓటు హక్కు, మహిళలకు ఓటు హక్కు, భారత దేశ పౌరుడు అని పిలవబడుతున్నాడు, ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడంటే అందుకు కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నిమ్న జాతి నుండి దేశ చరితను రచనగా మార్చి నిర్మయాత్మకునిగా నిలిచిన మహా మేధావి, మహనీయుడు అంబేద్కర్ డు అన్నారు. ఏమిచ్చినా ఆయన రుణం తీర్చలేము. ఆయన కోరుకున్నది విద్య ద్వారా నే ఏదైనా సాధ్యం కావున ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ఉన్నతులుగా తయారవ్వాలని ఆయన ఆకాంక్ష దాని నెరవేర్చాలని విద్యార్థులకు, యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడలో నడుస్తూ ఆశయ సాధన కొరకు కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెంజర్ గంగారం, మాదిరి శ్రీనివాస్, మాదిరి సంజీవ్, కే.గంగాధర్, బి.రాహుల్, ఎం.రవి, ఎం.విద్యాసాగర్, సాయిలు, నవీన్, చింటూ, రాజు, దేవా, కన్నా తదితరులు మహిళలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకకి.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# పాటిలో రోడ్డు కబ్జాకు రియల్టర్ యత్నం

- తిరగబడ్డ గ్రామస్తులు, తీవ్ర ఉద్రిక్తత
- పోలీసుల రంగ ప్రవేశం
- న్యాయం కోసం ఎస్పీ కార్యాలయానికి ఆనంద నగర్ కాలనీవాసులు



పటాన్ చెరు, ఏప్రిల్ 14 : పాటి గ్రామంలో రోడ్డు కబ్జాకు ఓ రియల్టర్ ప్రయత్నించగా గ్రామస్తులంతా కలిసి రియల్టర్ పై తిరగబడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వివరాల్లోకి వెళితే పటాన్ చెరు మండలం పాటి గ్రామం ఆనంద్ నగర్ కాలనీ వాసులకు చెందిన భూములు గత కొంతకాలంగా వివాదంలో ఉన్నాయి. వీరు న్యాయం కోసం అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగి నిర్మాణాలకు అనుమతులు సైతం తెచ్చుకున్నా...స్థానికంగా అడ్డంకులు కల్పిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో 185 సర్వే నంబర్ లో తమ కాలనీకే చెందిన దాదాపు 30 ప్లాట్లు ఓ స్థానిక రాజకీయ ప్రముఖుని అండతో కబ్జా చేసిన రియల్టర్, వెంటనే సదరు స్థలం చుట్టూ బ్లూ షీట్స్ ఏర్పాటు చేసి సెక్యూరిటీ పెట్టి ప్లాట్ ఓనర్స్ ని తమ ప్లాట్లలోకి రాకుండా అడ్డుకున్నాడు. దీంతో పాటు దీనికి ఆనుకుని ఉన్న రోడ్డును కూడా కబ్జా చేయడానికి ప్రయత్నించడంతో ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతోపాటు, గ్రామస్తులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గొడవ పడడంతో స్థానికంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న బీడీఎల్ సీఐ స్వామి గౌడ్ తన సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించి ఇరువర్గాలు పోలీస్ స్టేషన్ కి వచ్చి మాట్లాడాలని హెచ్చరించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. వేరే సర్వేనెంబర్ చూపెడుతూ తమకు చెందిన 30 ప్లాట్లు కబ్జా చేసాడని ఈ సందర్భంగా ఆనంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆరోపించారు. తమ ప్లాట్లకు హెచ్ఎండీఏ అనుమతితో పాటు, ఎల్ఆర్ఎస్, జిల్లా కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉందని అయినా తమపై దౌర్జన్యం ప్రదర్శిస్తూ తమ ప్లాట్లను కబ్జా చేశాడని వారు ఆరోపించారు. ఈ మేరకు కాలనీ అసోసియేషన్ నాయకులు సదరు రియల్టర్ పై ఫిర్యాదు చేయటానికి జిల్లా ఎస్పీ కార్యాలయానికి సైతం వెళ్లారు. కాగా పలువురు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు రోడ్డు జోలికి వెళ్లొద్దని చెప్పడంతో రియల్టర్ వెనకడుగు వేసినట్టు సమాచారం.



## అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడాలి

: సిఐటియు జిల్లా అధ్యక్షుడు జే. శంకర్ గౌడ్

బోధన్ పట్టణం, ఆచన్ పల్లి, 14 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలో డా. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం అచన్ పల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జే. శంకర్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమానత్వం, విద్య, వైద్యం, ఉపాధి హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని గుర్తు చేశారు. కానీ పాలకులు ఇవన్నీ కాలరాస్తున్నారని విమర్శించారు. దేశాన్ని మతపరంగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఓటు హక్కును కూడా వ్యాపారంగా మార్చేశారని ఆరోపించారు. రైతులను గిట్టుబాటు ధర లేకుండా దోచుకుంటున్నారని, ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ వర్గాలకు అప్పగిస్తున్నారని అన్నారు. మహిళలు, దళితులపై ఇంకా దాడులు జరుగుతున్నాయని, దేశ భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె సాయిలు, కె దత్తు మారుతి, మాధవ రావు, ప్రకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపోలో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు

బోధన్ పట్టణం, 14 ఏప్రిల్, సమయం న్యూస్ : బోధన్ టిజిఎస్ ఆర్టిసి డిపోలో సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విశ్వనాథ్, ఎం.ఎఫ్, ఎస్బిఐ సెక్యూరిటీ సిబ్బంది, సూపర్వైజర్లు, ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసి యేషన్ సభ్యులు, డిపో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ఒకడని, అతిపెద్ద లిఖిత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచానికి పరిచయం చేస్తూ భారతదేశ కీర్తిని, ఉన్నత శిఖరాలకు చేర్చడం జరిగిందని, నేడు భారతదేశంలోని ప్రజలు స్వేచ్ఛాయుతంగా, హక్కుగా జీవిస్తున్నారు అంటే అందుకు కారకుడు ఆ మహనీయుడు అంబేద్కర్ అని, భారతదేశ ప్రజలు అంబేద్కర్ ఆశయాల సాధనలో దేశ ప్రజలు, ప్రతి ఉద్యోగి భాగస్వామిగా ఉండాలని వ్యాఖ్యానించారు. కార్యక్రమం సాంఘిక సమానత్వానికి ప్రతీకగా నిలిచింది.







భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వెలగవాడ లో నూతనంగా రూపొందించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మరియు యాలాం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ.

*- పాలకొండ మండలం, సమయం న్యూస్*



## బివిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

బోధన్ పట్టణం, 14 ఏప్రిల్, సమయం న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారతీయ విద్యార్థి సేన పట్టణ అధ్యక్షుడు కస్ప లింగం ఆధ్వర్యంలో సోమవారం రోజున బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్ప లింగం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆరాధ్య దైవం, ప్రపంచం గర్వించదగ్గ మహనీయుడు, భారతరత్న బిరుదాంకితుడు అని అభివర్ణించి, ఆయన జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకాష్, శివ, బి.వి.ఎస్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ వేడుకలు సామాజిక సమానత్వానికి, విద్యా ప్రాధాన్యతకు గుర్తింపుగా నిలిచాయి.

## భార్యను రోకలి బండతో కొట్టి చంపిన భర్త

- గొడవను ఆపేందుకు అడ్డు వచ్చిన అత్తపై దాడి
- భార్య అక్కడికక్కడే మృతి.. అత్తకు తీవ్రగాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- పోలీసుల అదుపులో నిందితుడు



పటాన్ చెరు, ఏప్రిల్ 14 : పటాన్ చెరు మండలంలోని పెద్ద కంజర్ల గ్రామంలో దారుణం జరిగింది. భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్ధలతో భార్యను రోకలి బండతో విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు భర్త. అడ్డొచ్చిన అత్తపై దాడి చేయడంతో తీవ్ర గాయాలకు గురైంది. పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... జిన్నారం మండలం కిష్టాయిపల్లికి చెందిన సురేష్ (32) తో పటాన్ చెరు మండలం పెద్దకంజర్ల చెందిన ప్రమీల (25)కు మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. కాగా సురేష్ ఏమి పని చేయకుండా తాగుతూ జులాయిగా తిరుగుతుండడంతో భార్య, భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్య ప్రమీల కొంతకాలం క్రితం పుట్టింటికి వచ్చింది. భార్య వచ్చిన కొన్ని రోజులకే భర్త కూడా అత్తవారింటికి వచ్చాడు. ఇక్కడ కూడా సీన్ మారలేదు. తరచూ తాగుతూ భార్యను కొడుతుండడంతో ఇద్దరి మధ్యలో గొడవలు జరుగుతుండేవి. కాగా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవలు జరిగాయి. ఆవేశంలో భర్త సురేష్ ఇంట్లో ఉన్న రోకలి బండతోభార్య తలపై విచక్షణ రహితంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అడ్డొచ్చిన అత్త కవితను కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పూర్వపరాలను పరిశీలించారు. తీవ్ర గాయాలైన కవితను మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలిని పోస్ట్ మార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మృతుడి కుటుంబానికి పదవ తరగతి మిత్రులు ఆర్థిక సాయం

రాయపోల్ ఏప్రిల్ 14: కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కొమ్మాయిపల్లి రామస్వామి కుటుంబానికి తన పదవ తరగతి మిత్ర బృందం 2002, 2003 బ్యాచ్, సోమవారం ఆర్థిక సాయం అంద జేయడం జరిగింది. ఒక మంచి మిత్రుని కోల్పోయామని మననం చేసుకొని సంతాపం తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తన కుటుంబాన్ని ఆదుకునేందుకు వారి వంతు సహాయంగా రూ. 19,000/ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎ స్ సీనియర్ నాయకుడు వంజరి హనుమంతు గారు బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ గౌడ్, ఎలుక స్వామి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బక్కోళ్ల దుర్గయ్య, సీనియర్ జర్నలిస్ట్ మన్నె సురేష్, బాల పోసి యాదగిరి వంజరి సతీష్ గ్రామ పెద్దలు మృతుని ఇంటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్.. మీరు వెళ్లొద్దు..
# వాళ్లే వస్తారు..ద్రవిడ్‌తో కోహ్లీ

ఐపీఎల్ 2025లో భాగంగా ఆది వారం రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బెంగళూరు 17.3 ఓవర్లలో 175 పరుగులు చేసి విజయం సాధించింది. ఆట ముగిసిన అనంతరం మైదానంలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అభ్యర్థనను టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ తిరస్కరించారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరు జట్లు కరచాలనం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రాహుల్ ద్రవిడ్ ఊత కర్రల సాయంతో ఆటగాళ్ల వైపు కదిలారు. ఇది గమనించిన విరాట్ కోహ్లీ ఆయనను అటువైపుగా వెళ్లవద్దని కోరాడు. ఆటగాళ్లు మీ వద్దకే వస్తారని ఇబ్బంది పడుతూ వెళ్లొదని సూచించాడు. అయితే.. కోహ్లీ చేసిన అభ్యర్థనను రాహుల్ సున్నితంగా





తిరస్కరించి ముందుకు కదిలారు. ఈ క్రమంలోనే ఆర్సీబీ ఆటగాళ్లు ఆయన వద్దకు చేరుకుని కరచాలనం చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "నిజంగా ఆయన వ్యక్తిత్వం ఎంతో గొప్పది".. "ఇలాంటి కోచ్ దొరకడం రాజస్థాన్ రాయల్స్ అదృష్టం".. "గాయాన్ని లెక్క చేయకుండా తన జట్టుకు ఎంతో మద్దతుగా ఉన్నారు.. రియల్లీ గ్రేట్".. "ఆయనో జెంటిల్‌మ్యాన్" అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. కాగా.. గత నెలలో క్రికెట్ ఆడే సమయంలో రాహుల్ ద్రవిడ్ ఎడమ కాలికి పెద్ద గాయమైంది. సరిగా నడవలేని పరిస్థితిలో ఉన్నా.. తన కారణంగా జట్టు నష్టపోకూదనే ఉద్దేశంతో ఆయన ప్రాక్టీస్ గ్రౌండ్‌కు వచ్చాడు. ఊత కర్రల సాయంతో ఆయన మైదానంలో అడుగుపెట్టారు.

# నా ఇన్నింగ్స్‌కు విలువే లేదు
## : కరుణ్ నాయర్

కరుణ్ నాయర్ ఐపీఎల్ పునరాగమనం ఘనంగా జరిగింది. బ్యాటింగ్ పరంగా అద్భుతంగా ఆడాడు. అయితే, తాను ప్రాతినిధ్యం వహించిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓటమి ఎదురుకావడం నిరాశపరిచిందని కరుణ్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయితో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన కరుణ్ నాయర్ 40 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అయితే, ఆఖర్లో వరుసగా మూడు రనౌట్లు కావడంతో ఢిల్లీ పరాజయం చవిచూసింది. తన ప్రదర్శనపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు కరుణ్ నాయర్ సూపర్ సమాధానం ఇచ్చాడు. "నా ఇన్నింగ్స్‌పై మాట్లాడటానికి ఏమీ లేదు. ఇప్పుడు పెద్ద ప్రయోజనమూ లేదు. మంచి ఆటతీరే ప్రదర్శించా. కానీ, నా టీమ్ ఓడిపోయింది. కాబట్టి, ఆ ఇన్నింగ్స్‌కు విలువే లేదు. విజయం సాధించనప్పుడు ఎంత గొప్ప ఇన్నింగ్స్ అయినా వాల్యూ ఉండదు. ఈ సీజన్‌కు ముందు నేను ఐపీఎల్‌లో ఆడతాననే నమ్మకంతోనే ఉన్నా. ఎప్పుడు అవకాశం వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగానే ఉన్నా. మనసులో మాత్రం క్రీజ్‌లోకి వెళ్లాక అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించాలని భావించా. ఇన్నింగ్స్‌ను వేగవంతం చేయడానికి కొన్ని బంతులు తీసుకున్నా. పవర్ ప్లేలో దూకుడుగా ఆడాల్సి ఉంటుంది.




# ప్రభాస్.. ఈ కాస్ట్లీ కటౌట్ కోసం అభిమానులు వెయిటింగ్..!

ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో కాస్ట్లీ కటౌట్ ఎవరి దంటే అందరూ చెప్పే మాట అగ్ర కథానాయకుడు ప్రభాస్. ఎందు కంటే వరుస పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న 'డార్లింగ్' డేట్స్ కోసం చాలా మంది దర్శకనిర్మాతలు వేచి చూస్తున్నారు. ఇప్పటికే ఆయన ఒప్పుకొన్న ప్రాజెక్టుల విలువ వందల కోట్లు. ప్రభాస్ మూవీ కోసం వేచి చూస్తున్న అభిమాను లకు మాత్రం ఒకింత నిరాశే ఎదురవుతోంది. కారణం క్రేజీ సినిమాలన్నీ ఆలస్యమవుతున్నాయి. గత డిసెంబరులో ప్రభాస్ కాలికి స్వల్ప గాయమైన సంగతి తెలిసిందే. వైద్యుల సూచన మేరకు కొన్నిరోజులు విశ్రాంతి తీసుకున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో కొంత షెడ్యూల్ పూర్తి చేసి, కాలి గాయం చికిత్స నిమిత్తం ఇటలీ వెళ్లినట్లు సినీ వర్గాలు తెలిపాయి. గాయం పూర్తిగా నయం కావడానికి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ వేసవి కానుకగా విడుదల కావాల్సిన 'ది రాజాసాబ్' ప్రస్తుతానికి వాయిదా పడిన సంగతి తెలిసిందే. మారుతీ దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ప్రభాస్‌కు సంబంధించి కొన్ని సన్నివేశాల చిత్రీకరణ అలాగే ఉండిపోయింది. దీనికితోడు వీఎఫ్ఎక్స్ పనులు మరింత ఆలస్యమవుతున్నాయి. దీంతో దర్శకుడు మారుతి కొన్ని సన్నివేశాలకు మెరుగులు దిద్దే పనిలో ఉన్నారు. అయితే, ప్రభాస్ వస్తేగానీ, ఈ సినిమా ఒక కొలిక్కి రాదు. ఇక హనురాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడిక్ డ్రామా కూడా ప్రభాస్ కోసం వేచి చూస్తోంది. ఆయన నేపథ్యంలో వచ్చే కీలకమైన యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయాల్సి ఉంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసుకుని 'డార్లింగ్' రాక కోసం చిత్ర బృందం వేచి చూస్తోంది. ఈ రెండు చిత్రాలతో పోలిస్తే, 'స్పిరిట్' పరిస్థితి



ఇంకా కాస్త ఇబ్బందికరంగా ఉంది. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఇప్పటికే స్క్రిప్ట్ లాక్ చేసుకుని, కూర్చొన్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగి ఉంటే, ఈపాటికే చిత్రీకరణ మొదలు పెట్టాల్సి ఉంది. అయితే, సందీప్ డిమాండ్ వేరే ఉంది. ప్రభాస్‌కు సంబంధించి ఆయన ఒకేసారి డేట్స్, అది కూడా ఎక్కువగా ఇవ్వమని అడుగుతున్నారట. దీంతో ఈ ప్రాజెక్ట్ అంతకంతకూ ఆలస్యమవుతోంది. ప్రస్తుతం సందీప్ లొకేషన్‌లపై దృష్టి పెట్టారు. ఇందులో మలయాళీ నటుడు మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తారని టాక్ వినిపిస్తోంది. ఇది ఎంతవరకూ నిజమో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. 'రాజాసాబ్' ఓ కొలిక్కి వస్తేగానీ ప్రభాస్ ఈ మూవీ కోసం అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ఈ మూడు పూర్తయితే 'కల్కి 2' కోసం ప్రభాస్ రంగంలోకి దిగాల్సి ఉంది. ఈ ఏడాది చివరి నాటికి మూవీని పట్టాలెక్కించాలని దర్శకుడు నాగ్ అశ్విన్ భావిస్తున్నారు. మరోవైపు ఎన్టీఆర్‌తో సినిమా పూర్తి చేసుకుని ప్రశాంత్‌నీల్ రెడీ ఉంటారు. 'సలార్ 2: శౌర్యంగ పర్వం' షురూ చేస్తారు. వీటన్నింటి మధ్యలో ప్రభాస్ కీలక పాత్రలో ప్రశాంత్‌వర్మ ఓ సినిమా తీసే అవకాశం ఉంది.

# సినిమా



# శ్రీవారి సేవలో పవన్ సతీమణి లెజినోవా

**తిరుపతి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఇవాళ వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద టీటీడీ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె రాత్రి బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరాహస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో తాను శ్రీ వేంకటేశ్వరుడిని విశ్వసిస్తున్నాననే డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

## మార్క్ శంకర్ పేరిట అన్నదానం

**రూ. 17 లక్షలు అందించిన పవన్ కల్యాణ్, లెజినోవా దంపతులు**



**తిరుమల:** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కుమారుడు మార్క్ శంకర్ పేరు మీద ఇవాళ అన్నదానం చేస్తున్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అన్నా లెజినోవా దంపతులు. ఇందుకోసం మధ్యాహ్నం భోజనానికి రూ. 17 లక్షలు విరాళంగా అందజేశారు. ఇందు కోసం అన్న ప్రసాద కేంద్రంలోని డిస్ ప్లే బోర్డుపై టీటీడీ అధికారులు వివరాలను ప్రదర్శిస్తున్నారు.

# కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా



చాంద్ సా రోషన్ చెహ్రాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది తమన్నా. ఆ తర్వాత శ్రీ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు, కేడితో తమిళ ప్రేక్షకులకు పరిచయమయ్యింది. బాహుబలి 2లో అవంతికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రిన్స్ మహేశ్‌బాబుతో కలిసి సరిలేరు నీకెవ్వరు సినిమాలో ఐటెం సాంగ్‌లో కనిపించింది. ప్రస్తుతం ఓదెల 2 సినిమాతో నటిగా తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించనుంది తమన్నా. ఓదెల సినిమాకు సీక్వెల్‌గా దర్శకుడు అశోక్ తేజ తెరకెక్కించిన ఈ సినిమాలో శివశక్తిగా నటించింది. ఈ నెల 17న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో ప్రస్తుతం బిజీగా ఉంది. ఆఫర్లు లేక చిన్న సినిమాల్లో నటిస్తున్నారా అని ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు తమన్నా సమాధానం ఇచ్చారు. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని, లేకపోతే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. తన దృష్టిలో మాత్రం చిన్న సినిమా, పెద్ద సినిమా అంటూ ఉండదని చెప్పింది.




# శివకార్తికేయన్ 'మదరాసి' వచ్చేది అప్పుడే!

హైదరాబాద్: గతేడాది 'అమరన్'తో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు శివ కార్తికేయన్ . ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో ఇప్పడాయన నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'మదరాసి' రుక్మిణీ వసంత్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీని సెప్టెంబరు 5న తమిళ, తెలుగు భాషలతో పాటు ఇతర భాషలలో విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మూవీకి సంబంధించిన సరికొత్త పోస్టర్‌ను చిత్ర బృందం పంచుకుంది. ఇందులో కార్తికేయన్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్నారు. విద్యుత్ జమ్వాల్, బిజు మేనన్, షబీర్, విక్రాంత్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సినిమాకు సంబంధించి చాలా వరకూ షూటింగ్ పూర్తయింది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.